మన దగ్గర ఏమీ లేదు అంటే
అది మన తప్పు కాకపోవచ్చు..
కానీ
మన దగ్గర
ఒక స్నేహితుడు కూడా
లేడంటే మాత్రం
అది మన తప్పే



netisudiksha.online

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.


సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333



హనుమకొండ సంపుటి 01 సంచిక 54 ఆదివారం ,జూలై 12, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170


### కాళేశ్వరంపై ఎన్డీఎస్‌ఏ

# సూచనలే పాటిస్తాం



**హైదరాబాద్, జులై 11 :** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈ టల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. కేసీఆర్ హ యాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించారని తెలిపారు. (శని వారం) సచివాలయంలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు.కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు.మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ (చీఫ్‌గా) కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకో లేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ స మస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీ ఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సెమీకండక్టర్ రంగంలో మరో మైలురాయికి చేరిన

# తెలంగాణ.



**హైదరాబాద్:** సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుప్రార ంభించారు. జపాన్‌కు చెం దిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీ యంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచే స్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగ స్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశా భావం వ్యక్తం చేశారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ ని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

### నీళ్లు ఇవ్వకుండా రైతులను

# ఏడిపిస్తున్నారు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే.. గోదావరి నీటిని పంపింగ్ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పుడు కనిపిస్తున్న పరిస్థితి ప్రకృతి వల్ల వచ్చింది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ప్రజలపై రుద్దిన "కృత్రిమ కరువు" అని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణలోని ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని, అసలు దేవాదుల ఎక్కడుందో, నల్లమల ఎక్కడుందో కూడా ఆయనకు తెలియదని ఎద్దేవా చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం అజ్ఞానం!మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ నుండి రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీటిని సులభంగా లిఫ్ట్ చేయవచ్చని కేటీఆర్ వివరించారు. గోదావరి నది ద్వారా రోజుకు 9 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోందని, ఆ నీటిని గనుక లిఫ్ట్ చేస్తే తెలంగాణలోని అన్ని రిజర్వాయర్లను నింపవచ్చని చెప్పారు. తాము కన్నెపల్లి ప్రాజెక్టు సందర్శనకు వెళ్లినప్పటి నుండి సీఎం రేవంత్ రెడ్డికి కోపం వచ్చిందని, అందుకే గేట్లు దించితే మేడిగడ్డ కొట్టుకుపోతుందని, భద్రాచలం రాముడి గుడి మునిగిపోతుందంటూ కొత్త కథలు చెప్తున్నారని మండిపడ్డారు. గతంలో భారీ వరదలు వచ్చినా మేడిగడ్డ తట్టుకుని బలంగా నిలబడిందని, అన్నారం,రగలేదని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద చల్లడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

### బొగ్గు గ్యాసిఫికేషన్ రంగంలోకి సింగరేణి




**హైదరాబాద్, జులై 11 :** బొగ్గు వినియోగంలో నూతన సాంకేతికతలను అందిపుచ్చుకునే దిశగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కీలక అడుగులు వేస్తోంది. భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ రంగంలోకి ప్రవేశించేందుకు ఈ సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టును బెల్లంపల్లి డిప్‌సైడ్ బ్లాక్‌లో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సింగరేణి అధికారులు రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఐదు లోతైన బొగ్గు బ్లాక్‌లను గుర్తించారు. ఈ బ్లాక్‌లలో భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్‌కు అనుకూల పరిస్థితులను పరిశీలించనున్నారు. ముఖ్యంగా భీమారం, చెన్నూరు సౌత్, నైనీ ప్రాంతాల్లో గ్యాసిఫికేషన్ అవకాశాలపై అధ్యయనాలు చేపట్టనున్నారు. కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల అమలు విధానాలను అధ్యయనం చేసేందుకు సింగ రేణి ప్రత్యేక బృందం ఇతర ప్రాంతాల్లో పర్యటించనుంది. అలాగే అమ్మోనియం నైట్రేట్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రత్యామ్నాయ కూడా పరిశీలించనుంది.

### హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబయికి

# బుల్లెట్ ట్రైన్స్

**హైదరాబాద్ :**తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో పనిచేస్తున్నారని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు : హైదరాబాద్ హెచ్ఐసీసీలో 'వికసిత్ భారత్-2047లో సాంకేతికత పాత్ర' అనే సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. తెలంగాణలో నాలుగు ఎలక్ట్రానిక్ పరిశ్ర మలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. వచ్చే ఏడాది ముంబయి - అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రారంభం కానుందన్న ఆయన కొత్తగా మంజూరు చేసిన 7 బుల్లెట్ ట్రైన్ కారిడార్లలో తెలంగాణకే మూడు ఇచ్చినట్లు చెప్పారు.రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయింది : రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందయూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ. 880 కోట్లు మాత్రమే ఇచ్చిందని, మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామని తెలిపారు.



సికింద్రాబాద్, నాంపల్లి, ఖాజీపేట రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు."అత్యధిక బుల్లెట్ రైళ్లు హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-అమరావతి, హైదరాబాద్- పూణె, హైదరాబాద్ -బెంగళూరు, బెంగళూరు- చెన్నై మార్గాల్లో రానున్నాయి. ఇలాంటి మార్పు మన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తుంది. ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో రైల్వే అభివృద్ధి బడ్జెట్‌ను విస్తృతంగా పెంచారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైల్వే బడ్జెట్ కేవలం రూ. 880 కోట్లు మాత్రమే ఉండేది. కానీ ఈరోజు ఒక్క తెలంగాణ రాష్ట్రానికే రూ. 5,454 కోట్ల బడ్జెట్ లభిస్తోంది"

### జనాభా నియంత్రణ కాదు.. జనాభా

# సంరక్షణే లక్ష్యం

**విజయవాడ, జులై 11:** ప్రపంచ జనాభా దినోత్సవం 2026 చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలో నిర్వహించిన వరల్డ్ పాపులేషన్ డే సెలబ్రేషన్స్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ఇది ఓ హిస్టారికల్ సమావేశమని తెలిపారు. ఇక్కడకు వచ్చిన పిల్లలే మన సంపద అని చెప్పుకొచ్చారు. యువత ఆశలను, ఆకాంక్షలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నేడు జనాభా నియంత్రణ కాదని.. జనాభా సంరక్షణ ప్రారంభం అవుతుందని ఉద్ఘాటించారు. ఒకప్పు డు తాను కూడా జనాభాను తగ్గించాలని ఆలో చన చేశానని పేర్కొన్నారు.ఆనాడు జనాభాను తగ్గించడం కష్టమని చాలామంది మేధావులు తనకు చెప్పారని సీఎం చంద్రబాబు తెలిపారు. పేదరికం తగ్గించడానికి ఆనాడు కొన్ని నిర్ణయాలు చేశామని వెల్లడించారు. ఇద్దరు



కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే.. స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా చట్టం తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఒకరు ముద్దు.. ఇద్దరు హద్దు.. ముగ్గురు వద్దు అని ఆనాడు స్లోగన్ ఇచ్చామని చెప్పా రు. ఇప్పుడు తానే చెబుతున్నానని.. సంతానం ఎక్కువగా ఉండాలని అన్నారు. నేడు ప్రపంచంలో ఎక్కడ చూసినా అత్యధిక ఆదాయం సంపాదించేవారు తెలుగువారేనని తెలిపారు. ఆరోజు ఐటీ గురించి మాట్లాడానని.. ఈరోజు ఏఐ గురించి మాట్లాడుతున్నానని చెప్పారు.

### షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి..

# కఠిన చర్యలకు ఆదేశం




**హైదరాబాద్, జులై 11:** రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడలో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి.. హత్య ఘటనపై కఠిన చర్యలు ఆదేశించారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి సీతక్క రాజస్థాన్ నుంచే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మంత్రి.. వారికి తక్షణ సహాయం అందించాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు మానసిక, సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

### వియత్నాంలో భారీ విషాదం

# 15 మంది మృతి

**వియత్నాం:**వియత్నాంలో భారీ విషాదం జరిగింది. భారత టూరిస్టులు ప్రయాణిస్తున్న బోటు ఒకటి నీట మునిగింది. ఈ ప్రమాదంలో పర్యాటకులు గల్లంతయ్యారు. వియత్నాంలోని ఫు క్యూక్ ద్వీపం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఇందులో తెలుగువారు కూడా ఉన్నారు. ఈ మేరకు వియత్నాం హనోయిలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ప్రమాదం గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని ఎక్స్?లో పోస్టు షేర్ చేసింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అందులో తెలుగువారు కూడా ఉన్నారు. అలాగే తీవ్ర అస్వస్థతకు గురైన మరో 21 మంది ప్రస్తుతం లపొందుతున్నారు.ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన టూరిస్టులు!ఇటీవల ఓ మొబైల్ కంపెనీ 250 మందితో కూడిన ఒక బృందాన్ని భారత్ నుంచి వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. వీళ్లంతా మొబైల్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్లుగా తెలుస్తోంది. అయితే ఇందులో 40 మంది తెలంగాణ, 35 మంది ఆంధ్రప్రదేశ్?కు చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. వియత్నాం వార్తా పోర్టల్ 'ఎవీ



ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్' కథనం ప్రకారం, టూర్?లో భాగంగా ఇవాళ మధ్యాహ్నం మూడు బృందాలుగా విహార యాత్రకు వెళ్లారు.అందులో 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు సిబ్బందితో ఓ స్పీడ్ బోటు 'హాన్ మే రుట్' నుంచి 'ఆన్ థోయ్' రేవుకు బయల్దేరింది. అయితే మార్గ మధ్యలో హాన్ మే రుట్ స్గోయ్ వద్ద తీరానికి సుమారు 400 మీటర్ల దూరంలో బోటు బోల్తా పడింది. దీంతో బోటులోని ప్రయాణికులు సముద్రంలో మునిగిపోయారు. వెంటనే సమీపంలోని బోటు నిర్వాహకులు సహాయం కోసం అక్కడికి చేరుకున్నారని ఆ వార్తా పోర్టల్ పేర్కొంది.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

ఆదివారం,
జూలై 12, 2026



# చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డిని పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ తాడం వెంగల్ రావు



**చేగుంట జూలై 11**
చేగుంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి సతీమణి కోమండ్ల మంజుల ఇటీవల మృతి చెందగా, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డిని పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ తాడం వెంగల్ రావు. శనివారం ఇబ్రహీంపూర్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంజుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తాడెం వెంగళరావు, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింలు,అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు గ్రీన్ సిగ్నల్ - రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు



**హైదరాబాద్:** తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈఆర్సీ ఆదేశాలతో రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను యథావిధిగా కొనసాగించాలని, మోటర్లకు మీటర్లు బిగించవద్దు అని కమిషన్ ఆదేశించింది. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసింది.విద్యుత్ పంపిణీ లైసెన్స్ మంజూరు : ర్ట్రంలో మూడో డిస్కం ఆవిర్భవించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) లైసెన్స్‌ను జారీచేసింది. తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్?సీ) విద్యుత్ పంపిణీ లైసెన్స్ మంజూరు చేసింది. ఉగాది పర్వదినం అయిన మార్చ్ 19న టీజీఆర్‌పీడీసీఎల్ లైసెన్స్ కోసం టీజీఆర్సీకి దరఖాస్తు చేసింది. ఈ లైసెన్స్ దరఖాస్తు పై మే 29న ఈఆర్సీ బహిరంగ విచారణ నిర్వహించింది. బహిరంగ విచారణలో ఈఆర్?సీ రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వినియోగదారుల సంస్థలు, విద్యుత్ రంగ నిపుణులు తమ అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, అందిన అన్ని అభిప్రాయాలను అంశాల వారీగా పరిగణనలోకి తీసుకుని కమిషన్ తన ఉత్తర్వుల్లో సమాధానాలు ఇచ్చింది.

నాలుగు నెలల తర్వాత వ్యాపార కార్యకలాపాలు : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొత్త డిస్కం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ, సంయుక్త రక్షిత తాగునీటి పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్?బీ), ప్రత్యేక పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ పొందుతున్న మున్సిపల్ తాగునీటి కనెక్షన్లకు సేవలు అందిస్తుంది. ఈ ఉత్తర్వు తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత టీజీఆర్?పీడీసీఎల్ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభమవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చట్టంలోని సెక్షన్ 131 ప్రకారం చట్టబద్ధమైన ట్రాన్స్ఫర్ స్కీమ్?ను జారీ చేసిన తర్వాతే టీజీఆర్‌పీడీసీఎల్ లైసెన్స్ అమల్లోకి వస్తుంది.

ఆస్తులు, అప్పులు బదిలీ : విద్యుత్ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం టీజీఎస్?పీడీసీఎల్?, టీజీఎన్‌పీడీసీఎల్ దాఖలు చేసిన దరఖాస్తులను కూడా కమిషన్ ఆమోదించింది. టీజీఆర్?పీడీసీఎల్ కార్యకలాపాలు ప్రారంభమైన తేదీ నుంచి బదిలీ అయ్యే వినియోగదారుల వర్గాలను ఈ రెండు డిస్కంల పరిధి నుంచి తొలగిస్తూ వాటి లైసెన్సులను సవరించింది. మిగతా వినియోగదారులకు సేవలు అందించే బాధ్యతలు, భౌగోళిక పరిధిలో ఎలాంటి మార్పు ఉండదుమార్పిడి ప్రక్రియ సజావుగా జరిగేలా కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 131 ప్రకారం ట్రాన్స్ఫర్ స్కీమ్ జారీ చేసి సంబంధిత ఆస్తులు, అప్పులు, వినియోగదారులను టీజీఆర్?పీడీసీఎల్‌కు బదిలీ చేయాల్సి ఉంటుంది. అయితే 2027–28 టారిఫ్ ఇతర డిస్కంల మాదిరిగానే : రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. భవిష్యత్తులోనూ ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఈఆర్?సీ స్పష్టం చేసింది. వ్యక్తిగత వ్యవసాయ పంప్సెట్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కమిషన్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. టీజీఆర్?పీడీసీఎల్ కూడా ఇతర డిస్కంల మాదిరిగానే టారిఫ్, సేవా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, నివేదికల సమర్పణ తదితర అన్ని అంశాల్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి పర్యవేక్షణలో పనిచేస్తుంది. మార్పిడి ప్రక్రియను కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజాహిత దృష్ట్యా మరిన్ని ఆదేశాలు జారీ చేస్తుంది.ప్రతిపాదనలను ఈ ఏడాది నవంబర్ 30లోపు సమర్పించాలి. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ స్పష్టం చేసింది.ఇతర డిస్కంల మాదిరిగానే : రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. భవిష్యత్తులోనూ ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఈఆర్?సీ స్పష్టం చేసింది. వ్యక్తిగత వ్యవసాయ పంప్సెట్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కమిషన్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. టీజీఆర్?పీడీసీఎల్ కూడా ఇతర డిస్కంల మాదిరిగానే టారిఫ్, సేవా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, నివేదికల సమర్పణ తదితర అన్ని అంశాల్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి పర్యవేక్షణలో పనిచేస్తుంది. మార్పిడి ప్రక్రియను కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజాహిత దృష్ట్యా మరిన్ని ఆదేశాలు జారీ చేస్తుంది.

# పాలకుమంత ఒక్కటేననిపించుకున్న రేవంత్ రెడ్డి.

**- అరెస్టులతో డంపింగ్ యార్డ్ ఎత్తువేతను ఆపలేరు.**

**కీసర సర్కిల్, :** జవహర్ నగర్ ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసి,ప్రజాస్వామ్య హాక్కులకు రక్షణ కల్పిస్తానన్న రేవంత్ రెడిఅధికారంలోకి వచ్చాక గథ పాలకులు అనుసరించిన నిర్భంధ విధానాలనే అనుస రిస్తున్నాడు.అనే దానికి సజీవ సాక్షమే డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసి నేతల ముందస్తు అరెస్టు.దమ్మాయిగూడా డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసి ఈ ప్రాంత లక్షలాధి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసి,ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించి రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును రక్షించాలని గడిచిన 10 సంవత్సరాలుగా ప్రభుత్వాలను, అధికారులను కలిసి విన్నవించుకున్నారు.గతంలో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి గారు డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలనే డిమాండ్ ను బలపర్చి, మద్దతుగా నిలిచాడు.కోర్టుకు వెళ్ళేందుకు కూడా సహకరించాడు. అధికారంలోకి రాగానే రాంకీ కార్పోరేట్ సంస్థకు తలొగ్గి పాతవన్నీ మరచీ ముందస్తుగానే రాత్రికీరాత్రే డంపింగ్ యార్డ్ జేఏసి నాయకులను,వారి పోరాటానికి మద్దతు తెలిపిన జహహార్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ నాయకులను కూడా ముందస్తుగా అరెస్టు చేయించాడు.నేడు దమ్మాయిగూడా డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసి నేతలు ఇచ్చిన డంపింగ్ యార్డ్ కు చెత్తను చేరవేసే లారీలను ఆపి వేయించే కార్యక్రమానికి కాంగ్రేసు,బిఆర్ ఎస్,బిజేపి నేతలందరి మద్దతుఉందనేది గమనార్హం.పాలక పార్టీల నాయకులంతా ఈ అక్రమ అరెస్టులను ఖండించాలి.అధికారంలోకి వచ్చిన వారెవరైనా కార్పోరేట్ శక్తులకు దాసోహం చేయకుండా వారి పాలన మనలేదనేది స్పష్టం మవుతున్నది.ఇప్పటికైన ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు. డంపింగ్ యార్డ్ ఎత్తివేసేంత వరకు పోరాటం కొనసాగుతుంది.అనే పచ్చి నిజాన్ని గ్రహించి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలంగిం చాలని,అక్రమంగా అరెస్టు చేసిన జేఏసి నేతలను వెంనే బేషరతుగా విడుదల చేయాలని నేడు జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ నేతలు నేడు జవహర్ నగర్ బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చెర్మెన్ షేక్ శావాలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో






కన్వీనర్ జూ× ఉమా మహేష్,మాజీ ఉప సర్పంచ్ గౌరవ సలహా దారు రావల కోల్ నర్సింహ గౌడ్,కోకన్వీనర్లు జూవీ శివన్నారాయ,సీపీఐ మెల్ మాస్ లైన్ గడ్డం సదానందం,సీపీఐ ఎంఎల్ న్యూడేమోక్రసి అనురాధ,సీపీఐ తోట పల్లి శంకర్,చైతన్య మహిళా సంఘం జయ, అల్లూరి సావిత్రి,పిడియం చంద్రమౌళి ఐఎఫ్ టియు శివబాబు,పిఓడబ్ల్యూ స్వరూప,టియు జేఏసీ కల్లెపు చంద్రన్న ప్రసాద్,బిఎన్ ఆర్ కెఎస్ కామెల్లా ఐలయ్య,పిఓడబ్ల్యూ (విముక్తి)పేర్క సునీత,పిఓడబ్ల్యూ లక్మి భాయి, జయసుధ, స్వరూప,ముస్లీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ టి కాలేష,ఆఫ్ పార్టీ మోహిన్,తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# బూత్‌లలో SIR ప్రక్రియను పరిశీలించిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**హనుమకొండ, ఆగస్టు 11 (సుదీక్ష న్యూస్):** హనుమకొండ జిల్లా 105 వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 8వ డివిజన్ పరిధిలోని 9 బూత్‌లను ఖాజజ జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( SIR) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారమ్‌ల నింపుదల ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో దీూలు, దీూలతో సమీక్ష నిర్వహించిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఓటరు నమోదు ఫారమ్‌లను ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై



ఉందని, SIR కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ అధ్యక్షుడు టి. మనోహర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్: బస్వరాజు సారయ్య

**హనుమకొండ, ఆగస్టు 11 (సుదీక్ష న్యూస్):**
మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.25 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించే ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యుడు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమన్, తత్తరి లక్ష్మణ్, జన్ను ఆరోహన్, ధూపం సంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



కొరివి పరమేష్, తూర్పు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, మాజీ ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంధరావుపేట/జూలై11**
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటమే జీవితం ధైర్యం, నిబద్ధతకు ప్రతీక ప్రజల హక్కుల కోసం నిరంతరం గళమెత్తే నాయకుడి నాయకత్వంలో మాకు శక్తి,స్ఫూర్తి ఆయన అడుగుజాడల్లో నిరంతరం నడుస్తూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ రానున్న రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రతి కార్యకర్త ఒకటి అకుంఠిత దీక్షతో శ్రమిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ.ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ. మైనార్టీ మోర్చా సెల్ అధ్యక్షులు వజిత్ హుస్సేన్.మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్.కార్యదర్శులు రాజు.స్వామి.నాగరాజు




గౌడ్.దేవేందర్ యాదవ్.నాయకులు బండ దేవయ్య.సర్వోత్తమ్. గంట అశోక్.రాజు గౌడ్.కిషన్ రావు. ఆంజనేయు లు.కృష్ణ కాంత్ యాదవ్. తిరుపతి. బాలయ్య.శ్రీనివాస్ చారి.శ్రీనివాస్ . దేవేందర్‌నాయక్.నవీన్.ఎల్లం.శ్రీనివాస్.నాయకులు పాల్గొన్నారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే




**హైదరాబాద్ :** ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)కు సంబంధించి ఇప్పటికీ చాలా మందికి ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు. అందిన వారిలో చాలా మందికి ఆ పత్రాలు ఎలా నింపాలనేది తెలియట్లేదు. కొంత మందైతే 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితాలను ఎక్కడి నుంచి, ఏ విధంగా పొందాలో అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఓటర్లు తమ వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారులకు) లకు సమర్పించేందుకు ఈ నెల 24వ తేదీ వరకే గడువుంది. ఈ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఓటర్లకు పలు సందేహాలున్నాయి. వాటికి సమాధానాలివే. 1. ఇప్పటికీ నాకు ఎన్యూమరే షన్ ఫామ్ అందలేదు. ఎవర్ని, ఎలా సంప్రదించాలిగత ఎన్నికల్లో మీరు ఏ పోలింగ్ సెంటర్లో ఓటేశారో ఆ బూత్ స్థాయి అధికారిని (బీఎల్‌వో) సంప్రదించండి. మీ ఫొటో ఓటరు గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ) నంబర్ ఉన్నా, దాంతో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఉన్నా వెబ్‌సైట్ లేదా ఈసీఐ నెట్ యాప్‌ను సందర్శించి ఆ వివరాలు నమోదు చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, మొబైల్ నంబర్ కనిపిస్తాయి. ఆ నంబర్‌లో సంప్రదించి ఎన్యూమరేషన్ పేపర్?ను పొందొచ్చు. ను సందర్శించి ఇంటి పేరుతో సహా మీ పేరు, మీ తండ్రి పేరు, వయసు, లింగం, జిల్లా, నియోజకవర్గం వంటివి ఎంటర్ చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ లభ్యమవుతాయి. మీ పేరు ఆధార్ కార్డులో, ఓటరు జాబితాలోనూ ఒకే విధంగా ఉండి, మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో, ఎపిక్ నంబర్‌తోనూ లింక్ అయి ఉంటే పైవెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పేపర్‌ను సమర్పించొచ్చు. 5 నిమిషాల్లో ఈ ప్రాసెస్ పూర్తవుతుంది. 2. ఎన్యుమరేషన్ ఫారంలో ఏయే వివరాలు నమోదు చేయాలి? ఎలా నింపాలి? ఎన్యూమరేషన్ ఫారం పైభాగంలో మీ పేరు, ఓటరు ఫొటో ఐడీ కార్డు నంబర్, అడ్రస్, పోలింగ్ సెంటర్ వివరాలు, నియోజకవర్గం, మీ ఫొటో ముందే ముద్రించి ఉంటాయి. 2002 నాటి ఓటర్ లిస్ట్?లో మీ పేరు ఉన్నట్లయితే ఆ వివరాలను ఎంటర్ చేయాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోయినట్లయితే మీ తల్లిదండ్రులు లేదా భార్య/ భర్త లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు ఎంటర్ చేయాలి. మీ డేట్ ఆఫ్ బర్త్, ఆధార్, సెల్?ఫోన్ నంబర్, తండ్రి/ సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/ భర్త పేరు, వారి ఎపిక్ నంబర్ (అందుబాటులో ఉంటే) వివరాలన్నీ నింపి, కొత్త కలర్ ఫొటోలను అతికించి బూత్? లెవల్ అధికారికి ఇవ్వాలి. రెండు పత్రాల్లో ఒకదానిపై బీఎల్‌వో సంతకం చేసి, దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని తప్పనిసరిగా మీ వద్ద భద్రపరుచుకోవాలి. 3. వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వోలకు ఎప్పటిలోగా సమర్పించాలి? గడువులోగా సమర్పించకపోతే నష్టం ఏంటి? వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను ఈ నెల 24వ తేదీలోగా బీఎల్‌వోలకు సమర్పించాలి. లేకపోతే ఓటు హక్కును కోల్పోతారు. తరువాత ఈసీ విడుదల చేసే ముసాయిదా జాబితాలో మీ పేరు ఉండదు. ఆ తర్వాత మళ్లీ ఓటు హక్కును పొందాలంటే కొత్తగా ఫారం-6లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు మీ అర్హత నిరూపించుకునే విధంగా ఎన్నికల సంఘం(ఈసీ) నిర్దేశించిన 11 రకాల పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి.

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది



**హైదరాబాద్, జులై 11:** దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుంది. నరేంద్ర మోదీ.. బడ్జెట్‌లో తెలంగాణకి నిధులు పెంచారు. యూపీఏ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే.. మేము తెలంగాణకు 5000 కోట్ల రూపాయలు ఇచ్చాము' అని అన్నారు. 322222222223

# ప్రపంచ జనాభా దినోత్సవం



**హైదరాబాద్:** ప్రపంచ జనాభా దినోత్సవం ( ఏటా జూలై 11న నిర్వహిస్తారు. జనాభా పెరుగుదల, తగ్గుదల వల్ల కలిగే లాభనష్టాలను అవగాహన పరిచేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987, జూలై 11 నాటికి ప్రపంచ జనాభా 500 కోట్ల (5 బిలియన్లు)కు చేరుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జనాభా పెరుగుదల మానవజాతి మనుగడపై చూపే ప్రభావాల గురించి అవగాహన కల్పించేందుకు 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ) ఈ దినోత్సవాన్ని ప్రతిపాదించింది. 1990 నుంచి ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజలకు.. చిన్న కుటుంబాలు, సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించడం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం , మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడం. యూఎన్‌డీపీ ప్రతి ప్రపంచ జనాభా దినోత్సవానికి ఒక థీమ్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది థీమ్ 'రియలైజ్ ది హోప్స్ అండ్ అస్పిరేషన్స్ ఆఫ్ యంగ్ పీపుల్- టుడే అండ్ ఫర్ ది ఫ్యూచర్'. ప్రస్తుతం ప్రపంచ జనాభా 830 కోట్లకు చేరుకుంది. యూఎన్ పాపులేషన్ అవార్డు-2026 వ్యక్తిగత విభాగంలో సెనెగల్‌కు చెందిన ప్రొఫెసర్ సెరిగ్నే మాగ్యే గుయేకు, సంస్థాగత విభాగంలో బురుండికి చెందిన ఫౌండేషన్ బాన్ యాక్షన్ ఉముగిరనేజాకు లభించింది. ఈ అవార్డును ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1981లో


# షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద హైటెన్షన్- నిందితుడిని అప్పగించాలని స్థానికుల డిమాండ్

**రంగారెడ్డి జిల్లా :** ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెం టనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృ తుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషం ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాల న్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటా యని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు."షాబాద్‌లో జరిగిన ఘటనను



ప్రభుత్వం చాలా సీరియస్?గా తీసుకుంది. ఈ విషయం తెలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. కేసు నమోదైన తర్వాత అధికారులు పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్ఐని సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన వారికి చట్ట పరంగా శిక్షిస్తాం"- సి.నారాయణ రెడ్డి, లనిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఆరు గురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీత క్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూ చర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ౦ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

# పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజ లు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆ ర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తా యని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్?ను మొలకెత్తనివ్వబోనన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉపఎన్ని కలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. తక్కువ మాట్లాడితే మంచిది : కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావ౦పై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నేపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్ప టికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు. భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం : నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి : కన్నేపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్




**శ్రీరాంపూర్(మంచిర్యాల):** ఏడు విభాగాల్లో 50 అం శాల్లో అత్యుత్తమంగా నిలవడంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణికి చెందిన ఐదు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ లభించింది. ఇందులో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన రెండు గనులున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ద్వారా ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 382 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, బొగ్గు గనుల్లో పనివిధానం, కార్మిక సంక్షేమం, పర్యావరణ రక్షణ చర్యలు, సమీప గ్రామాల అభివృద్ధి వంటి అంశాలను ఏడు విభాగాలుగా ఏర్పాటు చేసి 50 అంశాలను పరిశీలించారు. అన్నింటిలోనూ మేటిగా కనిపించడంతో 5 స్టార్ రేటింగ్‌ను ప్రకటించారు. అలాగే సింగరేణికే చెందిన మరో 17 గనులు 4 స్టార్ రేటింగ్ సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. సింగరేణి గనులు 5 రేటింగ్ స్టార్ రేటింగ్ సాధించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన పనితీరుతో ప్రతిభ చూపాలని ఆదేశించారు.

# షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై




**రంగారెడ్డి:** షాబాద్‌లో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసు మరో కీలక మలుపు తిరి గింది. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన పో లీసు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ ఆర్సీ)ని న్యాయవా ది రామారావు ఇమ్మనేని ఆశ్రయించారు. బాధి తురాలి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు. గతంలో బాధితురాలి తండ్రి అనుమానాస్పద మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్ తగిన విధంగా స్పందించి, చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారని న్యాయవాది ఆరోపించారు. ఆ నిర్లక్ష్యమే అనంతరం జరిగిన ఆరు హత్యలకు కారణమైందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, పోక్సో బాధితురాలితో సహా ఆరుగురు ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడైన రాజ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి రామారావు ఫిర్యాదు చేశారు. కేసు విచారణ వేగవంతం చేసి ఆ సైకో కిల్లర్‌కు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు. బాధితురాలి కుటుంబంలో మిగిలిన సభ్యులకు తక్షణమే భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని పిటిషన్‌లో విన్నవించారు. అయితే, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, షాబాద్ ఘటనలో ఇప్పటికే ఎస్ఐ రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు

# నిమ్స్‌లో మెడికల్ షాప్‌ల 'ఔషధాల' దందా!

**హైదరాబాద్ :**నిమ్స్(నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో జరుగుతున్న మందుల షాపుల దం దాపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఓ షాపు నిర్వాహకుడు ఏకంగా బౌన్సర్లను పెట్టి మరీ పేషెంట్లకు మందులు అంటగడుతున్న వైనాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు గా తెలుస్తోంది. షాప్ ముందు భాగంలో షెడ్‌లా వేసి ఆక్రమించి దందా కొనసాగించడంపై పేషెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేక ాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా స్పెషాలిటీ బ్లాక్‌లో ఓ పెద్ద గనిని గోదాం కింద మార్చి మెడిసిన్ నిల్వ చేయడం కూడా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఓ ప్రభుత్వ ఆస్పత్రిని తమ అడ్డాగా మార్చుకొని రూ.కోట్ల దందా చేస్తున్న వైనంపై సంబంధిత అధికారులే విస్తుపోతున్నారు. నిమ్స్ ఆస్పత్రిలోని కొందరు అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా ఈ దందా కొనసాగిస్తున్నట్లుగా ఉన్నతాధికారులు గుర్తించారు. లోపాయికారీ ఒప్పందాలతో : సాధారణంగా సినిమా నటులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల వెంట బౌన్సర్లు




ఉంటారు. వారు బయటకు వెళ్లే సందర్భాల్లో రక్షణగా నిలుస్తుంటారు. కానీ నిమ్స్ హాస్పిటల్‌లో ఏకంగా బౌన్సర్లును పెట్టి మరీ పేషెంట్లతో మెడిసిన్ కొనిపిస్తున్నారు. ముందు నవ్వుతూ చెప్పి వినకపోతే బలవంత ంగా తమ మెడికల్‌షాపు వద్దకు తీసుకువెళ్తున్నట్లు పేషెంట్లు చెబుతున్నారు. గతంలో ఓ యువతిని ఇలానే బౌన్సర్లు ఇబ్బందులకు గురిచే యడంతో ఆమె గొడవకు దిగి ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ంది. ఈ విషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు కప్పిపుచ్చారు. కానీ ఈ దందా అలాగే కొనసాగుతుండటంతో కొత్త బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ డా. రాహుల్‌దేవ్‌రాజ్ దృష్టికి వచ్చింది. ప్రాథమిక విచారణలో వాస్తవాలు బయటపడుతుండటంతో వెంటనే బాధ్యులపై చర్యలకు ఆదేశించినట్లు సమాచారం. బౌన్సర్లను తొలగించడంతో పాటు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. కొంతమంది వైద్యులతో మందుల షాపు నిర్వాహకులకు లోపాయికారీ ఒప్పందాలు ఉండటంతో వారి ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. ఆ అధికారులు ఎవరు : సదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా నిమ్స్‌ను తమ వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్న వైనం విస్తుగొలుపుతోంది. నిమ్స్ హాస్పిటల్‌లో అధికారుల హస్తం లేకుండా ఇంతవిచ్చలవిడితనం సాధ్యం కాదని ఓ అంచనాకు వచ్చారు. కొసదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా స్నేళ్లుగా అక్రమంగా మెడిసిన్‌ను ఆస్పత్రిలోనే నిల్వ చేస్తున్నారు. దీనిపై నిమ్స్‌కు ఎలాంటి రెంట్? కూడా చెల్లించడం లేదు. దీనివెనుక ఎవరి హస్తం ఉందనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# మురుగన్ నేపథ్యంలో చిత్రాలు

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు







దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో
ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'సేయోన్' అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని 'సేయోన్' అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి 'ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు' అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన 'తమిళ్ కడవుల్' (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో 'తమిళ్ మురుగన్' ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం 'వేల్' (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

## లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భాగ్యశ్రీ ..భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.

# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల


'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో




# షూటింగ్ లో గాయపడ్డ రాశి ఖన్నా

బిజీ కథానాయిక రాశి ఖన్నా షూటింగ్ సెట్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే తమిళ్, హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో రాశి ఖన్నాకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. యాక్షన్ సీన్స్ చేస్తున్నప్పుడు దెబ్బలు తగిలినప్పటికీ, రాశి ఖన్నా ఎక్కడా బ్రేక్ తీసుకోలేదు. తన వల్ల షూటింగ్‌కు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో గాయంతోనే ఆ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఒక ఫీమేల్ యాక్టరై ఉండి కూడా డూప్ లేకుండా క్లిష్టమైన స్టంట్స్ చేయడం, గాయపడినా వెనకడుగు వేయకపోవడంతో ఆమె అంకితభావాన్ని చూసి నెటిజన్లు, అభిమానులు సెల్యూట్ చేస్తున్నారు.ఇక తెలుగు సినిమాల విషయానికి వస్తే.. రాశి ఖన్నా ఇటీవల నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. కమర్షియల్‌గా ఈ సినిమా నిరాశపరచడంతో పాటు, ఇందులో ఆమె పోషించిన క్యారెక్టర్‌కు కూడా పెద్దగా స్కోప్ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ బాలీవుడ్ ప్రాజెక్టులపైనే ఉన్నాయి.






# 'తక్షకుడు' షూటింగ్ పూర్తి చేసిన ఆనంద్ దేవరకొండ..

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'తక్షకుడు' సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. నటుడిగా తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రాల్లో ఇదొకటని చెప్పారు. 'మిడిల్ క్లాస్ మెలోడీస్' తర్వాత దర్శకుడు వినోద్ అనంతోజుతో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కథను, నటుడిని విభిన్నంగా చూసే దర్శకుడు ఆయన అని ప్రశంసించారు. తెలుగు ఫోక్‌లోర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ అంధుడి పాత్రలో కనిపించనున్నారు. గ్రామస్థుల మరణాలకు కారణమైన వారిపై తన పెంపుడు కుక్కతో కలిసి ప్రతీకారం తీర్చుకునే వ్యక్తిగా నటిస్తున్నారు. ఈ పాత్ర తనకు సవాల్‌గా అనిపించిందని, అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉందని తెలిపారు. లుక్ టెస్ట్ స్కెచ్‌లు, షూటింగ్ సమయంలో తీసిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.సినిమాలో తనతో కలిసి నటించిన 'బెర్లిన్' అనే కుక్కతో మంచి అనుబంధం ఏర్పడిందని ఆనంద్ తెలిపారు. దర్శకుడు భావోద్వేగాలకు తగ్గట్టుగా సహజమైన యాక్షన్ చేయించారని వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని, త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే 'తక్షకుడు' ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.